




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
అక్టోబరు 31, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## నేడే అజహరుద్దీన్ ప్రమాణం

కేబినెట్ విస్తరణలో ఆయన ఒక్కరికే చోటు

మధ్యాహ్నం 12:15 గంటలకు రాజ్‌భవన్‌లో కార్యక్రమం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గాన్ని శుక్రవారం విస్తరిస్తున్నారు. మాజీ క్రికెటర్

(మిగతా 2వ పేజీలో)

### సుప్రీం తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా

# జస్టిస్ సూర్యకాంత్

**ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం**

**2025 నవంబర్ 24న బాధ్యతలు స్వీకరించనున్న కొత్త సీజేఐ**

**సుప్రీం 53వ ప్రధాన న్యాయమూర్తిగా పదవి చేపట్టనున్న జస్టిస్ సూర్యకాంత్**

**దాదాపు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగనున్న జస్టిస్ సూర్యకాంత్**

సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ నియామకాన్ని కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ భూషణ్ ఆర్. గవాయ్ సిఫార్సు మేరకు ఈ నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. 2025 నవంబర్ 24వ తేదీ నుంచి జస్టిస్ సూర్యకాంత్ నియామకం అమల్లోకి వస్తుందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ 2025 నవంబర్ 23న 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టులో

(మిగతా 2వ పేజీలో)





## జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ ఆపదమొక్కులు

::: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### మంత్రులు, అధికారులు

# క్షేత్రస్థాయిలో ఉండాలి

**సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం.. ముంపు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

**ఉద్యోగుల సెలవులు రద్దు చేయండి .. ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోండి**

**16 జిల్లాలపై తుపాను ప్రభావం ఉందని వెల్లడి**

**నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదు.. వాడుకోండి: డిప్యూటీ సీఎం భట్టి**



హైదరాబాద్: మోంథా తుపాను ప్రభావిత జిల్లాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని, ఆ జిల్లాల్లోని ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. ఎంతటి విపత్తు వచ్చినా ప్రజలను ఆదుకునేందుకు జిల్లాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఉద్యోగులు, అధికారులు, ఇన్‌చార్జి మంత్రులు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ఉండాలని నిర్దేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, ముంపు గ్రామాలు, కాలనీల్లో ఉంటున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన సహాయం అందించాలని చెప్పారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో రేవంత్ రెడ్డి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వానల వల్ల ప్రధానంగా వరి, పత్తి పంటకు నష్టం వాటిల్లిందని మంత్రులు, కలెక్టర్లు సీఎం దృష్టికి తెచ్చారు. ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలతోపాటు, హుస్నాబాద్ నియోజకవర్గంలో వరద నష్టం ఎక్కువగా ఉందని అంచనాకు వచ్చారు. వరి కోతలు మొదలయ్యాయని, అనుకోని ఉపద్రవం ఏది వచ్చినా రైతులకు ఆవేదన మిగులుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'వర్షంతో చాలాచోట్ల ధాన్యం తడిసిపోయింది. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొట్టుకుపోవటం, రైతులు నష్టపోవటం ఆందోళన కలిగించింది. కళ్లాల్లో, ఐకేపీ కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే దగ్గర్లోని గోదాములు, మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలి. అవి అందుబాటులో లేని చోట దగ్గరలోని ఫంక్షన్ హాళ్లలో నిల్వ చేయాలి'అని రేవంత్ కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోళ్లకు సంబంధించి రోజూ

(మిగతా 2వ పేజీలో)



# వరదలోనే వరంగల్

**చెరువులను తలపించిన కాలనీలు.. ఇళ్లలోకి నీరు చేరడంతో బిక్కుబిక్కుమంటూ గడిపిన ప్రజలు**

**పడవల సాయంతో కాపాడిన డీఆర్ఎఫ్ బృందాలు .. లోతట్టు ప్రాంతాల్లో మంత్రి, ఎంపీ, కలెక్టర్‌ల పర్యటన**

**చెరువులు, నాలాల ఆక్రమణలతోనే ఏటా ఈ పరిస్థితి.. పలు జిల్లాల్లో ఆరుగురు మృతి.. పలువురు గల్లంతు**

వరంగల్ : మోంథా తుపాను దెబ్బకు వరంగల్ నగరం కన్నీరు పెడుతోంది. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్టుగా బుధవారం ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు కురిసిన కుంభవృష్టితో వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లోని 141 కాలనీలు వరద నీటిలో చిక్కుకున్నాయి. గురువారం కూడా కాలనీలు, రహదారులపై మోకాలిలోతు నీళ్లు నిలిచి ఉండటంతో జనజీవనం స్తంభించింది. ఇళ్లలోకి వరద నీరు చేరి నిత్యావసరాలు, విలువైన వస్తువులన్నీ తడిసిపోవటంతో ప్రజలు ఆకలిదప్పులతో అలమటించే పరిస్థితి ఏర్పడింది. ముంపు బాధితులను డీఆర్ఎఫ్, ఎస్‌జీఆర్ఎఫ్, పీజీ ఎఫ్‌టీ బృందాలు పడవల సహాయంతో (మిగతా 2వ పేజీలో)



### డిప్యూటీ సీఎం పదవిపై

## ఆశలేదు

పీసీసీ చీఫ్ పెద్ద బాధ్యతే

42% బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్



# మావోయిస్టుల ఫండింగ్ గుట్టురట్టు..

రూ.400 కోట్ల నిధులు, 400 కిలోల బంగారం?

ఆపరేషన్ కగార్‌తో లొంగుబాట పడుతున్న మావోయిస్టులు

వందల కోట్ల పార్టీ ఫండ్‌ను బంగారంగా మార్చినట్లు అనుమానం

మావోయిస్టుల వద్ద రూ.400 కోట్లు,
400 కిలోల బంగారం ఉన్నట్లు అంచనా

డొల్ల కంపెనీలు, బినామీ ఖాతాలతో నిధుల మళ్లింపు గుట్టురట్టు

లొంగిపోయిన మావోల ద్వారా
డబ్బు ఆచూకీపై నిఘా వర్గాల ఆరా

ప్రాణభయంతోనే లొంగుబాటు..
ఆర్థిక ఇబ్బందులతో కాదంటున్న పోలీసులు

# తుఫాను ప్రభావం సహాయక చర్యలపై ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్

### చెరువులు, కుంటలు తెగి పంట పొలాలు ముంపుకు గురికాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



మిర్యాలగూడ అక్టోబర్ 30:-(వార్తమిర్రర్) : మొంథా తుఫాను దృష్ట్యా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పని చేసేలా ఈనెల 27 నుండి కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం రాష్ట్ర ఎ.రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అధికారులతో మొంథా తుఫాను ప్రభావం సహాయక చర్యలు, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్,మండల, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, అనుమతి లేకుండా ఎవరు సెలవుపై వెళ్లకూడదని, విధులకు గైర్హాజరు కావద్దని, వారి కార్య స్థానాలలోనే ఉండాలని చెప్పారు. వర్షాలు, సంబంధిత సమాచారానికై జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, 24 గంటలు పని చేస్తున్నదని, వర్షాలకు సంబంధించి కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 1800 425 1442 నంబర్ కు సమాచారం అందించాలన్నారు. జిల్లా, డివిజన్, మండల క్షేత్రస్థాయిలో అందరు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఎవరికి ఎలాంటి సెలవులు ఇవ్వడం జరగదు, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదేశించారు. కంట్రోల్ రూంలో ముఖ్య శాఖల అధికారులు వారి సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, లో లెవెల్ కాజ్ వే లు, బ్రిడ్జిలు చెరువులు, వాగులు, వంకలు, కల్వర్టులు, నీటి వనరుల వద్ద సిబ్బందిని ఉంచాలన్నారు. కల్వర్టులు కాజ్ వే లు పొంగి ప్రవహిస్తున్న చోట ప్రజలు వాటిని దాటి వెళ్లేందుకు అనుమతించకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలి ఇతర మార్గాల గుండా వెళ్లేలా డైవర్ట్ చేయాలన్నారు. చెరువులు, కుంటలు తెగిపోకుండా, పొలాలు నీట మునిగిపోకుండా ఇంజనీరింగ్ అధికారులు, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలి, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధంగా అవసరమైదా వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ ,ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, మెడికల్ అండ్ హెల్త్ విద్యుత్తు శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలన్నారు.. వర్షాలు, నష్టాలకు సంబంధించి తక్షణమే స్పందించే విధంగా బృందాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. డివిజన్, మండల స్థాయి అధికారులు తుఫాను నష్టం వివరాలను ఎప్పటికప్పుడు కంట్రోల్ రూంకు తెలపాలన్నారు. ఏదైనా పెద్ద సంఘటన సంభవించినప్పుడు తక్షణమే ఫోన్ ద్వారా తెలియజేస్తూ, రాతపూర్వకంగా నివేదికలను పంపించాలన్నారు. అనుమతి లేకుండా ఎవరు సెలవుపై వెళ్లవద్దని, విధులకు గైర్హాజరు కావద్దని ఆమె ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా అధికారులు ఉన్నారు.

# చౌటుప్పల్,లక్కారం, తంగడపల్లి, చెరువులకు హారతి ఇచ్చి పసుపు కుంకుమలతో గంగా పూజలు

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**నాపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎవరు నమ్మవద్దు**

**పార్టీ మారుతున్నానని నాపై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు**

**నేను క్రమశిక్షణ గల కాంగ్రెస్ కార్యకర్తను, ఎమ్మెల్యేను**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 30 : నేను పార్టీ మారుతున్నానని, పార్టీకి రాజీనామా చేస్తున్నానని కావాలని బీఆర్ఎస్ వాళ్లు, మా పార్టీలోని కొందరు నాపై దుష్ప్రచారం చేస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీకి గురువారం వచ్చిన ఎమ్మెల్యే వర్షం నీటితో నిండి అలుగులు పారుతున్న లక్కారం, తంగడపల్లి చెరువులను సందర్శించి హారతి ఇచ్చి పసుపు, కుంకుమలతో గంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా నేను ఏదైనా నిర్ణయం తీసుకున్నట్లయితే స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి మరి ప్రకటిస్తానన్నారు. నేను ప్రస్తుతం సిన్సియారిటీ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తను, ఎమ్మెల్యేను పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే పని చేస్తానన్నారు, నా ముందు మునుగోడు అభివృద్ధి తప్ప, మరో ఆలోచన లేదని, క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా కార్యకర్తగా అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా కూడా దానికి కట్టుబడి ఉంటానని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. నాపై సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారాలను ఎవరుకూడా నమ్మొద్దని ఎమ్మెల్యే కోరారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని చెరువు నిండినప్పుడు కాలనీలు జలమయం కాకుండా తీసుకోవలసిన చర్యల గురించి అధికారులతో చర్చించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ డెవలప్మెంట్ కు 500 కోట్ల రూపాయలతో ప్రణాళిక రూపూదిద్దబోతుందని, చౌటుప్పల్ చెరువు నుండి ఏలాంటి నష్టం జరగకుండా ముందస్తుగా ప్రణాళికలు వేసి దండు మల్కాపురం, లక్కారం వద్ద వరదనీరును డైవర్ట్ చేయడంతో మున్సిపాలిటీ ప్రజలకు వరద ముప్పు తప్పింది అన్నారు. తంగడపల్లి చెరువు చుట్టు పరిసరాలను పరిశీలించి భవిష్యత్తులో ఎకో టూరిజం ఏర్పాటు చేసే అవకాశంను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో చౌటుప్పల్ ఆర్డిఓ వెలమ శేఖర్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఈ ఈ మనోహర్, డి ఈ రాజవర్ధన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మండల తహసిల్దార్ వీరాబాయి, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఫిషరీస్ చైర్మన్ పాశం సంజయ్ బాబు, కొయ్యడ సైదులు, మొగుదాల రమేష్, బత్తుల విప్లవ్, సందగళ్ళ సతీష్, బోడిగె బాలకృష్ణ, ఆర్ ఐ లు బాణాల రాంరెడ్డి, కొప్పుల సుధాకర్ రావు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



### చౌటుప్పల్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి కు వినతి పత్రం అందజేత

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్30 : చౌటుప్పల్ మున్సిపాలిటీ చెరువు లో ఇల్లు మునిగిపోయిన వ్యక్తి తనకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆర్డిఓకు వినతి పత్రం అందించారు.వివరాల్లోకి వెళ్తే చౌటుప్పల్ మున్సిపల్ పట్టణంలో గల ఊర చెరువులో గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వలన చెరువులోకి భారీగా వర్షం నీరు వచ్చి చేరి,చెరువు అలుగు ద్వారా నీళ్లు బయటకు వెళ్తున్నాయి.19వ వార్డు, వడ్లదాటి ఏరియాలో చెరువు ప్రక్కన గల బొట్టు గాలయ్య(53) ఇంటి నెంబర్ 5-451 నాలుగు గదుల రేకుల ఇల్లు ఉంది.ఈ ఇల్లు ఊర చెరువును ఆనుకొని ఉండడంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఊర చెరువు నిండి ఆ నీటిలో ఈ ఇల్లు మునుగుతుంది.ఈ విషయాన్ని గమనించిన పురపాలక సంఘ కమిషనర్ వెంకట్రాంరెడ్డి ఈనెల 28న ఇల్లు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారు.మున్సిపాలిటీ సిబ్బంది వచ్చి ఇంట్లో ఎలాంటి వస్తు సామాగ్రి లేకుండా బయటకు తరలించారు.నిరుపేద కుటుంబానికి చెందిన మేము దిక్కుతోచని స్థితిలో రోజులు గడుపుచున్నాము.మాకు కిరాయి ఇంట్లో ఉంటూ అద్దె కట్టే స్తోమత కూడా లేదని వాపోయారు.మాకు ఈ రేకుల ఇల్లు తప్ప ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని కూడా తెలిపారు.నేను నా భార్య రోజువారి కూలీ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని తెలిపారు.ఈనెల 29న ఊట చెరువును మరియు మా ఇల్లును జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్,ఆర్డిఓ మరియు తహసిల్దార్ తదితర అధికారులు వచ్చి మా ఇంటిని సందర్శించి, పరిశీలించారని తెలిపారు.కావున నిరుపేదనిరుపేద కుటుంబానికి చెందిన మమ్ములను ఆదుకొని, మాకు ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని వేడుకున్నారు. ఇంటి డాక్యుమెంటేషన్, రేషన్ కార్డ్,ఆధార్ కార్డ్ మరియు మున్సిపల్ కమిషనర్ ఇటీవల జారీ చేసిన నోటీసులను జతపరిచి ఆర్డీవో శేఖర్ రెడ్డికి అందజేశారు.



### మాగంటి సునీత విజయం కోసం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ఇంటింటి ప్రచారం

**బోరబండలో ఎన్నికల ప్రచారం చేస్తున్న చౌటుప్పల్ బి ఆర్ ఎస్ నేతలు**

**మాగంటి సునీత విజయం కోసం ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 30 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో దివంగత నేత మాగంటి గోపీనాథ్ ఆశయాల సాధన కోసం ఆయన సతీమణి, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం నియోజకవర్గం పరిధిలోని బొరబండ డివిజన్ లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భర్తను కోల్పోయిన దుఃఖాన్ని కూడా దిగమింగుకొని నియోజకవర్గం అభివృద్ధి కోసం కష్టకాలంలో ప్రజల సంక్షేమం కోసం, పార్టీ కోసం ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న మాగంటి సునీత కారు గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని కలిసి పార్టీ ప్రణాళికలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే మరోసారి మోసం చేస్తుందని, గత ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో 420 హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. వృద్ధుల పెన్షన్ 4000 లకు పెంచలేదని, మహిళలకు 2500 ఇవ్వలేదని, రెండు లక్షల రుణమాఫీ అందరికీ చేయలేదని, రైతుబంధును పెంచకపోగా ఇచ్చే దానిని కూడా ఎగ్గొట్టారని, పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వలేదని, విద్యార్థినిలకు స్కూటీలు తదితర అనేక హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారని, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ ను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ ప్రచారంలో కూసుకుంట్ల వెంట మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ రామాలయం చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, విజయ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాధవరం నరసింహారావు జన్మదిన వేడుకలు

**మాధవరానికి పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ నాయకులు, యువకులు**

ఎల్బీనగర్,30 అక్టోబర్: తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమ కారుడు, టిఆర్ఎస్ యువజన విభాగం రంగారెడ్డి జిల్లా మాజీ ఇన్చార్జి, బి ఆర్ ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ ముద్దుబిడ్డ మాధవరం నరసింహారావు జన్మదిన వేడుకలను బి.యన్.రెడ్డి నగర్ లో ఘనంగా జరుపుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా ముందుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిలను వారి నివాసాలకు వెళ్లి కలసిన మాధవరం నరసింహారావు కి వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్లోని మాధవరం నివాసంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు మాధవరం అభిమానులు, స్నేహితులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. యువకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కేకులు కట్ చేయించి పూల బోకెలను అందజేసి నరసింహారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలలో బి ఆర్ ఎస్ యువజన విభాగం నాయకులు గుర్రం శ్రీకాంత్ రెడ్డి ( నాని) సింగిడి నవీన్ కుమార్, రమేష్, నర్రా ప్రశాంత్ రెడ్డి, బత్తుల నాగార్జున్ గౌడ్, శ్రీకాంత్, ప్రశాంత్ రావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు. మాధవరం నరసింహారావు పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం చేసిన యువజన విభాగం సీనియర్ నాయకుడు నర్రా ప్రశాంత్ రెడ్డి మాధవరం నరసింహారావు పుట్టిన రోజును సందర్భంగా బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు నర్రా ప్రశాంత్ రెడ్డి పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి మాధవరం నరసింహారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి ఘనంగా శాలువాతో సత్కరించారు.




### నవంబర్ 1 నుండి 30 వరకు 'డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్ ను ప్రారంభించనున్న దక్షిణ మధ్య రైల్వే

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 30... భారత రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాలమేరకు దక్షిణ మధ్య రైల్వే జోన్ వ్యాప్తంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 ను నవంబర్ 1 నుండి 30వరకు ప్రారంభించనున్నది. ప్రతి సంవత్సరం, పెన్షనర్లు పెన్షన్ కొనసాగింపు కోసం నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికేట్ సమర్పించవలసి ఉంటుంది. పెన్షనర్లకు సాధికారత కల్పించడానికి మరియు లైఫ్ సర్టిఫికేట్లను సమర్పించే ప్రక్రియను మరింత సజావుగా మరియు సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోవడానికి డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ప్రచారం పెద్ద ఎత్తున చేపట్టబడింది. ఈ చొరవ అన్ని పెన్షనర్లకు, ముఖ్యంగా సీనియర్ పెన్షనర్లకు డిజిటల్గా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించే సౌలభ్యాన్ని అందించడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తుంది.పెన్షన్ అండ్ పెన్షనర్ల సంక్షేమ శాఖ ( డిపార్ట్మెంట్ ఆఫ్ పెన్షన్ అండ్ పెన్షనర్లు వెల్ఫేర్ ) యూ.ఐ.డి.ఏ.ఐ, ఎం.ఇ.టి.వై సహకారంతో కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల "ఈజ్ ఆఫ్ లివింగ్"ని పెంపొందించడానికి ముఖ ప్రమాణీకరణ(ఫేస్ అథెంటికేషన్)ను ప్రారంభించింది. గత మూడు సంవత్సరాలలో, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలకు చెందిన పెన్షనర్లు 4.50 కోట్లకు పైగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల వల్ల పెన్షనర్లు తమ జీవిత ధృవీకరణ పత్రాన్ని సమర్పించడానికి పెన్షన్ పంపిణీ కార్యాలయాలను సందర్శించాల్సిన అవసరాన్ని తొలగిస్తుంది. పెన్షనర్లు తమ నివాసాల నుండి డిజిటల్ గా జీవిత ధృవీకరణ పత్రాన్ని సమర్పించవచ్చని వెళ్ళండించారు.లైఫ్ సర్టిఫికేట్ పొందే ప్రక్రియను సులభతరం చేస్తుంది, పెన్షనర్ల సమయం మరియు కృషిని ఆదా చేస్తుందని అధికారులు వెల్లడించారు.




### బీసీల 42% రిజర్వేషన్ల సాధనకై పోరాటాలు నిర్వహిస్తాం

**లాయర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**

ప్రత్యేక ప్రతినిధి, అక్టోబర్ 30 ( వార్త మిర్రర్): నాంపల్లి కోర్ట్ ఆవరణలో బీసీ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమ పోస్టర్ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ లో ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, అఖిల భారతీయ న్యాయ వాద సంయుక్త ఆదివక్త మంచ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని పోస్టర్ ఆవిష్కరించిమాట్లాడుతూ బీసీల 42% రిజర్వేషన్ కోసం ఉద్యమించే ప్రతి సంఘాలకు కార్యక్రమాలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేస్తున్నామన్నారు ప్రస్తుత భారత దేశ జనాభా ప్రకారం మారిన ఆర్థిక స్థితిగతుల ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడం అనేది న్యాయవాదమైన డిమాండ్ అని తెలియజేశారు అదేవిధంగా న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఆమోదించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు బీసీ లాయర్స్ అసోసియేషన్ నాయకుడు దేవరాజ్ గౌడ్ మాట్లాడుతూ నర్రి స్వామి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయుచునే అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అదేవిధంగా బీసీ లాయర్స్ అసోసియేషన్ కార్యక్రమాలకు మద్దతు తెలియజేసినందుకు ధన్యవాదాలు ఆ పోరాటం బిసి రిజర్వేషన్లు సాధించే వరకు ఉంటుందని తెలియజేశారు సీనియర్ న్యాయవాదులు డిజి వెంకటేష్, కరిక మల్లేష్, చంద్రమౌళి,పరశురాములు, మహేష్ బాబు, శ్రీధర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం విస్తృత ప్రచారం..

**పాల్గొన్న మంత్రి జూపల్లి, జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్..**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, మంత్రి జూపల్లి కృష్ణారావు , జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఎర్రగడ్డలో జరుగుతున్న ఎన్నికల ప్రచార కార్యక్రమంలో గడప గడపకు తిరుగుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని, నవీన్ యాదవ్ విజయానికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ ప్రచారం చేశారు.ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలని వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ అభివృద్ధికి రూ.200 కోట్ల నిధులను మంజూరు చేసింది. ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు గ్రేటర్ హైదరాబాద్ రూపురేఖలను మార్చుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యువత కాంగ్రెస్ కార్యకర్తలు, పలువురు పార్టీ అభిమానులు ఘనంగా పాల్గొని, కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్‌ఎమ్మెల్యేఅభ్యర్థినవీన్‌యాదవ్ విజయానికి ఉత్సాహభరితమైన మద్దతు ప్రకటించారు.





## శ్రీ కనకదుర్గ దేవి ఆలయ ధర్మకర్త గా ధూళిపాళ వెంకట సాయి సుబ్రహ్మణ్యం ప్రమాణ స్వీకారం

హైద్రాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 30:తెలంగాణ ప్రభుత్వం, దేవాదాయ శాఖ అమీర్ పేట్ లోని శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ధూళిపాళ వెంకట సాయి సుబ్రహ్మణ్యం దేవాలయ ధర్మకర్తగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారం కనకదుర్గ దేవి ఫౌండర్ ట్రస్ట్ సభ్యులు అలాగే దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మకర్త గా ప్రమాణ స్వీకారం చేసిన ధూళిపాళ వెంకట సాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ధర్మకర్త గా భాధ్యతలు కల్పించినందుకు కమిటీకి , సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే అమ్మవారికి సేవ చేసే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందని అన్నారు, ఆలయ అభివృద్ధిలో తనవంతు భాధ్యతను నిర్వర్తిస్తానని అన్నారు. సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యావాదాలు తెలిపారు,

## రైతుల కలల పంటలు నీటమునిగాయి ప్రభుత్వం ఆదుకోవాలి

**::: మాజీ సర్పంచ్ బండేలా రామచంద్రారెడ్డి**



కల్వకుర్తి అక్టోబర్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి:-గత రెండు రోజులుగా మొంథా తుఫాన్ ప్రభావంతో నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారని బీజేపీ నాయకుడు బండెల రామచంద్రారెడ్డి తెలిపారు. కుర్మిద్ద, జీడిపల్లి,వెంకటాపూర్, తండాలలో ప్రత్తి, వరి, మొక్కజొన్న వంటి పంటలు కోతకు సిద్ధమైన దశలో ఉండగా ముంపునీటికి గురై పూర్తిగా నాశనమయ్యాయని ఆయన పేర్కొన్నారు. రైతుల కష్టపడి పండించిన పంటలు నీటమునిగిపోవడం దురదృష్టకరమని, ఇది వారి జీవనోపాధి పై తీవ్రమైన ప్రభావం చూపిందని రామచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను గ్రామాలకు పంపి పంట నష్టాన్ని పరిశీలించాలని, నష్టపోయిన రైతులను గుర్తించి తగిన ఆర్థిక సహాయం అందించాలంటూ ఆయన డిమాండ్ చేశారు."రైతు చెమట వృథా కాకుండా ప్రభుత్వం తక్షణం స్పందించాలి. మొంథా తుఫాన్ ధాటికి నష్టపోయిన ప్రతి రైతు వెన్నంటి నిలబడాలి" అని బండల రామచంద్రారెడ్డి కోరారు.

## అధికారం అన్ని వర్గాలకు అందినప్పుడే దేశం అభివృద్ధి పదంలో నడుస్తుంది

**బ్లూ ఇండియా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్**




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : అధికారం అన్ని వర్గాలకు అందినప్పుడే ఆదేశం అసమానతలు లేని అభివృద్ధి పథంలో నడుస్తుంది అని బ్లూ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు ప్రపంచాన్ని జయిస్తుంది .ఆ దిశగా అడుగులు వేయాలంటే సామాజిక న్యాయం పూర్తిగా అందించబడాలి. అది జరగాలంటే జనాభా దామాషా పద్ధతి ప్రకారం బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ మరియు ఇతరులకు వార్డు మెంబర్ నుంచి పార్లమెంటు మెంబర్ వరకు ప్రాతినిధ్యం దక్కాలి .సినిమా రంగం, క్రీడారంగం ,రాజకీయ రంగం ప్రభుత్వం కేటాయించే కాంట్రాక్టు రంగం,విద్యారంగం,వైద్యరంగం నిరుద్యోగం ,న్యాయవి భాగాలలో మిగతా అన్ని విభాగాలలో కూడా జనాభా దామాషా పద్ధతి ప్రకారం వాటా కల్పించాల.బడ్జెట్ పంపిణీ కూడా అదే విధంగా చేసుకోవాలి. అప్పుడే ఆర్థిక సమానత్వం , రాజకీయ సమానత్వం సామాజిక సమానత్వం జరిగి సమతా సమాజ నిర్మాణం జరుగుతుంది. ఇది ప్రజాస్వామ్య భారతదేశానికి పునాది అవుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వీ జి ఆర్ నార గోని, చొప్పరి బాలకృష్ణ పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్, బహుజన నాయకులు సలీం, బీసీ రచయిత పాపని, నాగరాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి కమ్మట భూపాల్ పార్టీ నేషనల్ కోఆర్డినేటర్ నగేష్ భూషణ్, పార్టీ అధికార ప్రతినిధులు మధు భూంపల్లి, షాగంటి రవితేజ గౌడ్,పార్టీ ఉపాధ్యక్షులు శేఖర్ మేనుద్దీన్, పార్టీ సెక్రటరీలు రాకేష్ నాయక్ విట్టల్, రాథోడ్ శ్రీలత, యువజన నాయకులు రావణ ధర్మ, సంగ్రామ్, సతీష్,విద్యార్థి నాయకులు అభిషేక తదితరులు పాల్గొన్నారు





## తాజ్ పూర్ గ్రామ దేవాలయ సముదాయంలో కలప చెట్లను నరికిన దేవాలయ కమిటీకి రూ. 12160/జరిమానా

**చెట్లు నరికితే కఠిన చర్యలు తీసుకుంటాం**

**అటవీ శాఖ రేంజ్ అధికారి రమేష్ నాయక్ హెచ్చరిక**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలోని శ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయ సముదాయంలో ఉన్న కలప చెట్లను అక్రమంగా నరికి అమ్ముకున్న ఆలయ కమిటీకి సభ్యులపై తాజ్ పూర్ గ్రామ ప్రజలు అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అటవీ శాఖ రేంజ్ అధికారి రమేష్ నాయక్ ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు విచారణ చేపట్టి చెట్లు నరికిన ఆలయ కమిటీ సభ్యులకు రూ. 12160/ వేల రూపాయల జరిమానాను విధించారు, రేంజ్ అధికారి రమేష్ నాయక్ మాట్లాడుతూ ఇకపైన చెట్లు నరికినచో కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించిన అటవీ శాఖ అధికారులకు తాజ్ పూర్ గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు

# కూలిపోయిన ఇంటి యజమానిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని నేతికర్ శ్రీనివాస్ ఇల్లు గత రెండు రోజులు కురుస్తున్న వర్షాలకు కూలిపోవడంతో పత్రికల ద్వారా విషయం తెలుసుకున్న కె. ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమాని లింగోజు కిరణ్ కుమార్ విషయాన్ని తెలుసుకొని వారి నివాసానికి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగుజాడలో నడవడమే ఆయన ధైర్యంమని, ఏలాంటి ఇబ్బందులు ఉన్నా మా సహాయ సహకారాలు ఎల్లవేళలా నిరుపేదలకు ఉంటాయన్నారు. నిరుపేదలను గుర్తించి వారికి మనోధైర్యం ఇవ్వడమే మా యొక్క కే.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ సిద్ధాంతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యూ న్యూస్ రిపోర్టర్ గంగాపురం సాయి కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# తుఫాన్ ప్రభావ నివారణ కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలి

**సమస్యలు గుర్తించి సంబంధిత అధికారులతో పరిష్కార మార్గం చేపట్టాలి**

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

మిర్యాలగూడ అక్టోబర్ 30:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్అధికారులతో మాట్లాడుతూమొంథా తుఫాన్ దాటికి దెబ్బతిన్న రోడ్లను ఆర్ అండ్ బి శాఖ అధికారులు గుర్తించి రైతులు ధాన్యం రవాణాకు ఇబ్బంది కలగకుండా గ్రామాల నుంచి వచ్చే రోడ్లలో గుంతలను గుర్తించి తక్షణమే మరమ్మత్తులు చేయాలన్నారు.ముఖ్యంగా పంట చేతికి అంది వచ్చే వేళ తుఫాను రైతన్న తీవ్ర నిరాశకు ఇబ్బందులకు గురిచేసిందని రైతుకు అండగా అధికారులంతా నిలవాలని కోరారు. పంట నష్టం అంచనావేసేందుకు వ్యవసాయ అధికారులు రెవిన్యూ అధికారులు సంయుక్తంగా ప్రతీ గ్రామానికి వెళ్లి పంటపొలాలను పరీక్షించి సర్వే నిర్వహించి నివేదికలు అందజేయాలన్నారు.విద్యుత్ సమస్యలను సంబంధిత అధికారులు, గాలి కి తెగిపోయిన కరెంట్ లైన్స్, పోల్స్ అన్నిటిని గుర్తించి వెంటనే పునరుద్ధరించాలని కోరారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.మిల్లర్లు పెద్ద మనసుతో రైతు సంక్షేమం కోసం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైస్ మిల్లర్స్ ను కోరారు.మిల్లుల వద్ద రైతుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఎంఈఓలు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఏ సమస్యలున్న గుర్తించి సంబంధిత అధికారులకు తెలియచెప్పే బాధ్యతను



ఉపాధ్యాయులు చేపట్టాలన్నారు.అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయడం జరుగుతుందని అందులో అధికారులు గుర్తించిన సమస్యలను, చేపట్టిన చర్యలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని కోరారు.అకాల ఆపద సమయాన్ని ఎదుర్కొనేందుకు అధికారులు పరస్పర సహకారంతో సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ, అగ్రికల్చర్, మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి, ఎంపీడీఓ లు, పంచాయతీ రాజ్ శాఖ, ఎలక్ట్రికల్ శాఖ, ఎంఈఓలు, ఇరిగేషన్, మిల్లర్స్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలి

**ఎకరానికి రూ.30 వేలు పరిహారం ఇవ్వాలి**

**నేలకొరిగిన పంటలను పరిశీలించిన జూలకంటి**

మిర్యాలగూడ అక్టోబర్ :-( వార్త మిర్రర్) తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలకు పరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో నెలకొరిగిన వరి పంట పొలాలను పరిశీలించారు. రైతులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంథా తుఫాను వల్ల రైతులకు తీరని అన్యాయం జరిగిందని అవేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేసుకుంటే ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిని రైతులకు ఆర్థిక నష్టం తెచ్చిపెట్టిందన్నారు. పాలు పోసుకొని గింజ గట్టి పడే సమయంలో ఈదురుగాలులు తుఫాను కారణంగా వరి పంటలన్నీ నేలకొరగాయని దీనివల్ల గింజలు రాలిపోయానే తెలిపారు. ఎకరానికి 30 నుంచి 40 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టారని తీరా పంట చేతికి వచ్చిన సమయంలో తుఫాను కారణంగా పంట నాశనం అయిందని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే నిర్వహించి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించాలన్నారు.



ఎకరానికి రూ.30 వేల పరిహారమందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. రైతుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి%శ్రీ%నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులుపిల్లుట్ల సైదులు గిరిజన సంఘం మండల అధ్యక్షులు రవీందర్ నాయక్ సిపిఎం శాఖ కార్యదర్శి సత్యనారాయణ, బదావత్ శీను, మోతిలాల్, రవి,మానేందర్, శేఖర్, శంకర్ పాల్గొన్నారు.



## శిల్పారామం లో సందడిగా సాగుతున్న గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్....

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందర్భంగా ప్రదర్శిస్తున్న చేనేత హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టు కుంటున్నవి. గురువారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కుమారి సంజన సంగీత కచేరి అలరించింది. భక్తి గీతాలు, అన్నమయ్య, రామదాసు సంకీర్తనలను ఆలపించింది. వీరికి మృదంగ సహకారం శ్రీ వెంకటేష్ మరియు వయోలిన్ పై శ్రీ నారాయణ సహకరించారు. తరువాత నాట్య గురువు శ్రీమతి ప్రశాంతివేమవరపు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. తరంగం, ఒకపరి కొకపరి , బ్రహ్మాంజలి, తిల్లాన, ఎముకు , అదిగో అల్లదిగో, రామ రామ భజన, మూషిక వాహన అష్టలక్ష్మి, ముద్దుగారే యశోద, భామాకలాపం అంశాలను కృష్ణ ప్రియా, కారుణ్యరెడ్డి, రోషిని, నాయన, శరణ్య శ్రీ, నివేద లు ప్రదర్శించి మెప్పించారు.



## జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయం: రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్

శంకర్‌పల్లి: అక్టోబర్ 30: వార్త మిర్రర్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ఘన విజయం సాధిస్తుందని రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం మాగంటి సునీత కార్యాలయంలో ఆమెకు శివ ప్రకాష్ బొకే ఇచ్చి, మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శివప్రకాష్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఓటర్లు బిఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని, భారీ మెజార్టీతో మాగంటి సునీత గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాగంటి వాత్సల్యనాథ్, కళ్యాణ్, శరత్, రాజు, చిరంజీవి, కృష్ణ, సాయి ఉన్నారు.



## తుఫాన్ దాటికి ఒరిగిన పంట పొలాలను సందర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ అక్టోబర్ 30:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం వ్యాప్తంగా పలుచోట్ల మొంథా తుఫాన్ దాటికి పడిపోయిన పంటపొలాలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్రైతులతో కలిసి గురువారం పంటపొలాలలో తిరిగి పరిశీలించారు. పంట నష్ట పోయిన రైతులను ఓదార్చారు.వ్యవసాయ అధికారులకు ఫోన్ చేసి వెంటనే పడిపోయిన పంటపొలాలను సందర్శించి జరిగిన నష్టాన్ని పరిశీలించివారికి నష్ట పరిహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 30 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ శ్రీలత వీరి వెంట , ట్రెని డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, డి సి ఎస్ ఓ, జితందర్ రెడ్డి , డియం జితెంధర్ డిటిసిఎస్, ఉమాపతి, జగిత్యాల తహసిల్దార్ వరంధన్, జగిత్యాల రూరల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిట్యాల భూమయ్య, రాయికల్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవదాస్, ఫుడ్ ఇన్స్ పెక్టర్ రాజేందర్ రావు, జి పి ఓ, మహేష్ చైర్మన్ అత్తినేని శంకర్, డైరెక్టర్ రత్నాకర్ రావు, సీఈఓ రాకేష్, రాజేష్ మరియు రైతులు పాల్గొన్నారు

## శబరిమలకు రెండవసారి మహాపాదయాత్ర



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 30 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామజీపేట కు చెందిన మామిడిపెల్లి లక్ష్మణ్ లక్ష్మణ్ ఏడవ సారి శ్రీ అయ్యప్ప స్వామి మాల ధారణ చేసి, ఐదుసార్లు పెద్ద పాదం, గత సంవత్సరం మహా పాదయాత్ర చేశాడు. గురువారం ఏడవసారి మాలధారణ చేసి అభినవ శబరిమల రాయికల్ అయ్యప్ప గుడి నుండి మహా పాదయాత్రకు బయలుదేరాడు. గత సంవత్సరం, ఈ సంవత్సరం మహా పాదయాత్ర చేయడం అనేది ఎంతో అదృష్టం ఉంటేనే ఈ విధంగా భగవంతున్ని సేవించుకునే మహద్భాగ్యం కలిగిందని మామిడిపెల్లి లక్ష్మణ్ అన్నాడు. అయోధ్య లో భవ్యమైన శ్రీ రామ మందిరం నిర్మాణంకై చేపట్టిన మొదటిసారి, రెండోసారి కరసేవ కర సేవ చేసే భాగ్యాన్ని దేవుడు ప్రసాదించాడని అన్నాడు. భక్తితో మానసిక పరివర్తన, ఆత్మ స్థైర్యం లభిస్తుందని అన్నాడు. రెండోసారి శబరిమలకు మహా పాదయాత్రకు బయలుదేరిన మామిడిపెల్లి లక్ష్మణును పలువురు అభినందించారు.

### మొంథా తుఫానుకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### ఎమ్మార్పీఎస్ టిఎస్ మండల అధ్యక్షులు అందుగుల సైదులు డిమాండ్



చందంపేట అక్టోబర్ 30 వార్త మిర్రర్ :మొంథా తుఫాన్ వల్ల నల్లగొండ జిల్లాలోని వివిధ మండలాలలో విపరీతమైన తుఫాన్ రావడం వల్ల వరి పంటలు పత్తి వివిధ రకాల పంటలు నష్టపోవడం జరిగింది మరియు పశువులు గొర్రెలు మేకలు చనిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మీద మీకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న నష్టం జరిగిన రైతుల అందర్నీ గుర్తించి వారికి నష్టపరిహారం కచ్చితంగా చెల్లించాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు మాదిగ డిమాండ్ చేశారు అదేవిధంగా వివిధ మండలాలలో వరదలు భీభత్సంగా రోడ్లమీద రావడం వల్ల రవాణా దారులు ఎక్కడికక్కడే కొట్టుకపోవడం జరిగింది ప్రజలు ఊర్లో నుండి బయటికి వెళ్లాలంటే వెళ్లకుండా రహదారులు కొట్టుకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున రాకపోకలు ఎక్కడైతే నిలిచిపోయావో అక్కడ వెంటనే పనులు జరిపించి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని తెలియజేయడం జరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరలైన అభివృద్ధి నోచుకోలేదు నల్గొండ జిల్లా కనీసం మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను అధికారులు గుర్తించి నష్టపరిహారం వారి అకౌంట్లో డిపాజిట్ చేయాలని తెలియజేయడం జరిగింది..



## వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 30 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లో తుఫాను ద్వారా కురుస్తున్న వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. చేతికొచ్చిన పంట నేలకొరిగిన రైతులకు తీరని నష్టం జరిగింది. కోసిన వడ్లు నేర్పే పరిస్థితి లేక వడ్లు నల్లభడ్డాయ్, మొలకళ్లొచ్చాయ్ అంటూ రైతుకు వంకలు చెప్పకుండా భేషరతుగా తరుగు లేకుండా మక్కలు వడ్లు కొనుగోలు జరపాలి. తుఫాన్ విపత్తుకు నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని జిల్లా రైతు నాయకులు మెక్కొండ రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ విద్య సంస్థల బంద్ విజయవంతం

### ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్




దేవరకొండ అక్టోబర్ 30 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణ కేంద్రంలోని 500 పైచిలుకు మంది విద్యార్థులతో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని నిరసిస్తూ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ..పేద విద్యార్థుల జీవితాలతో చేలగటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యార్థులకు నెరవేర్చలేని హామీలను ఇచ్చి గద్దనెక్కారు అన్నారు.. గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు మరియు ఇంజనీరింగ్ కళాశాలలు యూనివర్సిటీలు బందుకు పిలుపునివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ బందులో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నక్క గణేష్, ముత్యాల రామలింగం గుండాల మల్లేష్,రసమళ్ళ సింహాద్రి, వరుణ్ తేజ్,శుశిల్,మహేష్,మనోహర్,మంజుల, అశ్విని, స్వాతి, రేణుక యమున సరస్వతి,గీత, అంజలి కళ్యాణి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

## బిసి జెఎసి ఆధ్వర్యంలో బిసి సంఘాలు బిసి కుల సంఘాల సమావేశంలో పాల్గొన్న ఆర్ కృష్ణయ్య...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అశోక హోటల్ లకిడికాపూల్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ సంఘాలు, బీసీ కుల సంఘాల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, 130 బిసి కుల సంఘాలతో భవిష్యత్తు కార్యాచరణ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తే ఒప్పుకోమని, స్థానిక సంస్థ ఎన్నికల్లో లీగల్ గా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలిపారు. రిజర్వేషన్ల విషయంలో మాకు బిచ్చం వద్దు, మాకు న్యాయం కావాలని ధ్వజమెత్తారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించే వరకు బీసీ పోరాటం ఆగదు అని పేర్కొన్నారు. పార్టీలపరంగా రిజర్వేషన్ కల్పిస్తే రాష్ట్రంలో ధర్నాలు, నిరసనలు కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. నవంబర్ రెండో వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రథయాత్ర ప్రారంభిస్తామని తెలియజేశారు. బీసీ సంఘాలు ఏకమై ఐకమత్యంతో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ



బీసీ సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు వల్లేపు మాధవరావు, బీసీ సంఘాల నాయకులు గుజ్జ సత్యం, నాగరాజు, మణికంఠ, బాబు మోహన్ మల్లేష్, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

### పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి

### పేద విద్యార్థుల జీవితాలతో చేలాగాటమాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

మిర్యాలగూడ అక్టోబర్ 30:- (వార్త మిర్రర్) ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మిర్యాలగూడ పట్టణంలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదానాయక్ అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర సిఎం విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దినెక్కారన్నారు ఆరు సంవత్సరాల నుండి రాష్ట్రంలో రూ.8,150 కోట్ల దాకా స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉందన్నారు. ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందాము అంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలో ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి రూ.1,200 కోట్లను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్




ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలపై సమీక్ష చేయడానికి విద్యారంగానికి ప్రత్యేక విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు, తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జగన్ నాయక్ వాదుద్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు న్యూమాన్ దామచర్ల మండల కార్యదర్శి వీరన్న, నాయకులు కోటేష్ అనిల్ వెంకటేశ్వర్లు బన్నీ హనుమంతు ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా గర్ల్స్ కోకన్వీనర్ ప్రసన్న నవ్య కావ్య కళ్యాణి పవన్ అంజి సిపాయి వంశీ వరుణ్ నాగు పాల్గొన్నారు

# వర్షాలతో కలిగిన నష్టాలపై పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి:

### ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 30 వార్త మిర్రర్:ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దేవరకొండ నియోజకవర్గంలో అనేక ప్రాంతాలు ముంపు బారిన పడ్డాయి. గ్రామాలు, వ్యవసాయ భూములు, రహదారులు మౌలిక సదుపాయాలు తీవ్ర నష్టానికి గురయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ గురువారం నాడు ముంపు ప్రభావిత ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు.పర్యటన అనంతరం ఆయన ఆర్డీవో రమణా రెడ్డి ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాలతో కలిగిన నష్టాలపై సమగ్ర వివరాలను అడిగి, త్వరితగతిన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా.. .వర్షాల వల్ల ముంపుకు గురైన ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని, బాధితులకు అవసరమైన ఆహారం, త్రాగునీరు, వైద్య సదుపాయాలు అందేలా చూడాలని అధికారులకు సూచించాను. అదేవిధంగా బాధితులకు నష్టపరిహారం చెల్లించడానికి అవసరమైన చర్యలను త్వరగా పూర్తి చేయాలని ఆయన అన్నారు.అదేవిధంగా...ముంపు కారణంగా దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనలను గుర్తించి, శాశ్వత పరిష్కార మార్గాలను రూపొందించాలని సూచించారు.విద్యుత్ సరఫరా ఎక్కడా



నిలిచిపోకుండా ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు .వ్యవసాయ పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన మొత్తం నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి జిల్లాకు పంపాలని ఆదేశించారు.వర్షాల కారణంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను వేగవంతంగా పునః ప్రారంభించాలని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, ఆర్డీవో రమణా రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్పేట్ పాత గ్రామపంచాయతీ సర్కిల్ లో కొత్తగా ఏర్పాటైన పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన బ్రాంచ్ను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజలకు బ్యాంకింగ్ సేవలు సులభంగా అందుబాటులోకి రావడం ఆనందదాయకమని తెలిపారు. బ్యాంక్ విస్తరణతో ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు సుర్ణగంటి అర్జున్, పెద్దబావి ఆనందరెడ్డి, ఏనుగు రామిరెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పుట్టగళ్ళ సంతోష్, పెద్దబావి మహేందర్ రెడ్డి, కర్రె బల్వంత్, అర్కల కామేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 :మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లబ్ధిదారుడికి సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కును మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉండాలి కానీ ఇప్పుడున్న ప్రభుత్వం దానికి భిన్నంగా వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన వారికి తక్షణ సహాయం అందించే నిరంతర ప్రక్రియను ఒక పద్ధతి ఒక ప్రణాళిక ఒక నిష్పత్తి ప్రకారంగా అందజేయాలని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు సూర్ణగంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రామిరెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎస్కే ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

## పోలీస్ అమరవీరుల సంస్మరణ లో బాగంగా రక్తదాన శిబిరం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 30 : పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగలను స్మరిస్తూ జగిత్యాల ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ లు వెంకటరమణ, రఘు చంధర్, వివిధ సర్కిళ్ల సి. ఐ లు, ఎస్సై లు, పోలీస్ సిబ్బంది, యువత స్వచ్ఛంద రక్తదానం చేశారు. సుమారు 200 యూనిట్ల బ్లడ్ ను సేకరించడం జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ తెలిపింది. పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ప్రతీ సంవత్సరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా, నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ ,రఘు చందర్, డాక్టర్ దీపిక, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ సిరిసిల్ల శ్రీనివాస్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, సి.ఐ లు రామ్ నరసింహ రెడ్డి, రవి, కరుణాకర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# స్వర్గీయ పొలిశెట్టి బాబురావుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ భానుప్రసాద్



కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్ 30:ఏఎస్ రావునగర్ కు చెందిన ప్రముఖ బిల్డర్, క్రాంతి బిల్డర్స్ యజమాని పోలిశెట్టి బాబురావు దశదినకర్మ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు బాబురావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భాను ప్రసాద్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని రెడ్డి, నాయకులు బండారి నీలం రెడ్డి, దామోదర్ రావు, పోలిశెట్టి శ్రీనివాస్, పోలిశెట్టి రవి, పోలిశెట్టి కళ్యాణ్, మధు తదితరులు నివాళులర్పించారు.



# చింత బావిలో వర్షానికి కూలిన ఇల్లు

దేవరకొండ అక్టోబర్ 30 వార్త మిర్రర్ దేవరకొండ మండలంలోనీ చింత బావి గ్రామంలో రెండు రోజులుగా కురిసిన వర్షానికి ఇల్లు కూలగా తృటిలో ప్రాణాపాయం తప్పింది. చింతబావి గ్రామానికి చెందిన నోముల మల్లేశ్వరి ఇళ్లు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోడలు పూర్తిగా నానాయి.రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇంటి పై కప్పుతో పాటు సగానికి పైగా ఇల్లు కూలిపోయింది. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందనితమకు ఇల్లు కట్టుకునే స్థోమత లేకనే అద్దె ఇంట్లో ఉంటున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు కూలిల సమయంలో ఇంట్లోని వస్తువులు పాక్షికంగా దెబ్బతిన్నాయని కొంతమేర నష్టం వాటిలిందని బాధితురాలు వాపోయారు. విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంటిని పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. బాధితురాలు మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసి ప్రభుత్వ అధికారులు స్పందించి న్యాయం చేయాలని తమకు ఉండటానికి ఇందిరమ్మ ఇల్లును ఇవ్వవలసిందిగా తాసిల్దారును ఆమె కోరారు..



## కాచరాజు పల్లి గ్రామంలో శిశు విక్రయాలపై అవగాహన

నేరేడు గొమ్ము అక్టోబర్ 30 వార్తా మిర్రర్

నేరేడు గొమ్ము మండలం కాచరాజు పల్లి గ్రామంలో ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రంలో శిశు విక్రాయాలపై సూపర్వైజర్ శోభ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శోభ మాట్లాడుతూ శిశు విక్రయాలు చట్టరీత్యా నేరమని ఆడపిల్లలను లింగ వివక్ష త లేకుండా ఉన్నతమైన చదువులు చదివించాలని ఆమె కోరారు. గ్రామాలలో తండాలలో సిసివిక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని ఆమె తెలిపారు. శిశు విక్రయాలు తీవ్రమైన నేరమని ఎవరైనా శిశువులను విక్రయించేందుకు ప్రయత్నించిన చట్టపరమైన కథను చర్యలు ఉంటాయని ఆడపిల్లల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ఏర్పాటు చేస్తుందని ఆ పథకాలను వారికి వివరించారు. అదేవిధంగా పుట్టిన ప్రతి బిడ్డను జాగ్రత్తగా చూసుకోవాలని రెండవసారి గర్భం దాల్చిన గర్భిణీ ఇంటిని గృహ సందర్శన చేసి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి మర్రిపాలు బిడ్డకు పట్టించాలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అంగన్వాడీ టీచర్లు సువార్త అరుణ సరిత మహిత శారద తిరుపతమ్మ పాల్గొన్నారు.



## లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ డిపార్ట్మెంట్ లో అక్రమంగా నియమితులైన అసిస్టెంట్ ప్రొ. జి వివేకవర్ధన్ పై చర్యలు తీసుకోవాలని వినతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 30...లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ డిపార్ట్మెంట్లో అక్రమంగా నియామక మైన అసిస్టెంట్ ప్రొ. జె. వివేకవర్ధన్ పై మరియు తనకి సహకరించిన రిటైర్డ్ ప్రొ. ఎస్. సుదర్శన్ రావు పై వైస్ చాన్స్ లర్ కి వినతి పత్రాన్ని దళిత గిరిజన బహుజన విద్యార్థి సంఘాలు అందజేశాయి అందుకు. వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ మొలగరం వెంటనే కమీటీ వేసి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైబ్రరీ సైన్స్ విద్యార్థి మంతెన మధు, మరియు డా .జంపాల రాజేష్ ,వెంకట్ ,భూషణ్ ,బాలు ,శోభన్ ,సిద్దు తదితరులు పాల్గొన్నారు.



# ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్న పోటేటి ఉమారాణి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 30.... వనపర్తి జిల్లా శ్రీరంగాపురం గ్రామానికి చెందిన పోటేటి ఉమారాణి ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర విభాగంలో డా,పన్నీరు రమేష్ పర్యవేక్షణ లో "హిస్టరికల్ ఇంపార్టెన్స్ ఆఫ్ పోటెన్షయల్ ఇన్ తెలంగాణ – ఎ స్టడీ ఆన్ మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్" అనే అంశం పై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. పోటేటి నర్సింహులు – జయమ్మ కుమార్తె అయిన ఉమారాణి భర్త బి. వెంకటేష్ ప్రోత్సాహంతో ఉన్నత విద్యను అభ్యసించింది. 10 వ తరగతి జెడ్ పి జీ హెచ్ఎస్ మేడ్చల్, ఇంటర్ ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ జేజీ మహబూబ్ నగర్,మహిళా డిగ్రీ కాలేజ్ వనపర్తి, పీజీ కాలేజీ సికింద్రాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో,బీఈడీ నీలం సంజీవరెడ్డి కాలేజ్, కోఠి లో పూర్తి చేసింది. ఈ సందర్భంగా బంధు మిత్రులు, గ్రామస్తులు పలువురు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ మేడ్చల్ జిల్లా మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్గా రేబెల్లి



కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్ 30:తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్తా రేబెల్లి శ్రీనివాస్ గుప్తాని మేడ్చల్%–%మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జ్గా నియమించారు. రేబెల్లి శ్రీనివాస్ గుప్తా సామాజిక సేవకు కట్టుబడి, పేద మరియు వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతి కార్యక్రమాలు మరింత బలోపేతం కానున్నాయి. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, స్థానిక నాయకులు రేబల్లి శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు.

## ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి దుబ్బాక సంజీవ ఏఐటీయూసీ మండల అధ్యక్షులు



సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్ 30 ( వార్త మిర్రర్ ):ఈ నెల 31న జరిగే ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని కార్మికులకు దుబ్బాక సంజీవ పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ఆవిర్భావం నుంచి నేటి వరకు,కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు, సమ్మెలు చేసి నిరంతరం రాజీలేని సమరం చేస్తుందాన్నారు. ఈ నేపథ్యంలో రాబోయే కాలంలో రాజిలేని పోరాటాలకి కార్మికులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను 4 కోడ్లగా మార్చి కార్మికులకు హక్కులు లేకుండా చేయాలని చేస్తు%శీ%దన్నారు. అదే విధంగా రేపు నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించే ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు అంజయ్య,బిఓసి మండల అధ్యక్షులు జనగాం శంకరయ్య కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# బీసీ విద్యార్థి దీక్షకు మద్దతు తెలిపిన తెలంగాణ హై కోర్టు అడ్వకేట్స్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 30....42 శాతం రిజర్వేషన్ల సాధనకై నవంబర్ 4వ తేది నుండి 8వ తేది వరకు ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో బీసీ విద్యార్థి దీక్ష కార్యక్రమనికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ అడ్వకేట్స్ చాలాకని వెంకట్ యాదవ్, అడ్వకేట్ విప్లవ్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ొ% 42 శాతం రిజర్వేషన్ల కొరకు విద్యార్థులు చేస్తున్న పోరాటానికి న్యాయవాదులుగా పూర్తి మద్దతు ఇస్తున్నామన్నారు. ప్రతిఒక్క బీసీ సబ్బండ వర్గాలు మద్దతు ఇవ్వాలని పిలిపించారు. ఈ కార్యక్రమంలో లా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గణేష్,బీసీ విద్యార్థి జేఏసీ చైర్మెన్ కొమ్మనబోయిన సైదులు యాదవ్,బీసీ విద్యార్థి జేఏసీ అధ్యక్షులు చేరాల వంశీ,బీసీ విద్యార్థి జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మామిండ్ల రవికుమార్,బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి నూకల మధు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడి కేంద్రంలో శిశు విక్రయాలపై అవగాహన

దేవరకొండ అక్టోబర్ 30 వార్త మిర్రర్ :

దేవరకొండ మండల పరిధిలో అచ్చమ్మ కుంట తండా లో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ దేవరకొండ అంగన్వాడి కేంద్రంలో శిశు విక్రయాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఏసీ డిపిఓ అనురాధ, సూపర్వైజర్ చిట్టెమ్మ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏసి డిపిఓ అనురాధ మాట్లాడుతూ శిశు విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. ఇటీవల కాలంలో అనేక రకాల శిశువిక్రయాలు జరుగుతున్నాయని అది తీవ్రమైన నేరమని ఆమె పేర్కొన్నారు. ఆడపిల్లలను ఉన్నతమైన చదువులు చదివించాలని లింగ వివక్షత చూపకుండా పుట్టిన ప్రతి బిడ్డను జాగ్రత్తగా చూసుకోవాలని వారు తెలియజేశారు. రెండోసారి గర్భం ధరించిన గర్భిణీ ఇంటిని గృహ సందర్శన చేసి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అదేవిధంగా బిడ్డ పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లక్ష్మీ విజిత రమణ శాంతాబాయి పద్మ తల్లులు గ్రామ ప్రజలు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ స్నాతకోత్సవ్ 2025" గ్రాడ్యుయేషన్ వేడుక..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : వాణిజ్యం , నిర్వహణ విద్యలో ప్రముఖ పేరున్న అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ తన వార్షిక గ్రాడ్యుయేషన్ వేడుక, స్నాతకోత్సవ్ 2025, ను హైదరాబాద్లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం 2022%–%2025 గ్రాడ్యుయేషన్ బ్యాచ్, అధ్యాపకులు కుటుంబాలకు గర్వకారణంగా నిలిచిందనీ నిర్వాహకులు తెలిపారు. ఏజిఐ ఛైర్మన్ డాక్టర్ అవినాష్ బ్రహ్మదేవర మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్లు పట్టుదల, ఆవిష్కరణ, సమగ్రతతో నాయకత్వం వహించాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి, విశిష్ట అతిథిగా సిఎంఏ ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ గడ్డం నరేష్ రెడ్డి లు హాజరయ్యారు. వివిధ శాఖలు, రంగాలలో టాపర్లకు బంగారు పతకాలు ప్రదానం చేశారు. కె. మేఘవర్ష రెడ్డి ఓవరాల్ టాపర్ అవార్డు అందుకున్నారు, తరువాత స్థానాల్లో ప్రొద్దుటూరి తనుశ్రీ, శాలిని, మేఘనా సర్దివాల్ లు ఉన్నారు. 2 వేల మందికి పైగా గ్రాడ్యుయేట్లు తమ వృత్తిపరమైన ప్రయాణాలలోకి అడుగుపెట్టడంతో వేడుక ముగిసిందనీ , నైతిక భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వాణిజ్య నిపుణులను పెంపొందించడంలో ఏజీఐ నిబద్ధతను పునరుద్ఘాటించిందనీ ఈ సందర్భంగా తెలిపారు.



## పోషకాహారం ప్రతి కుటుంబ ఆరోగ్యానికి పునాది" మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 30జగిత్యాల

జిల్లా రాయికల్ పట్టణంలోని ఇటిక్యాల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జయ న్యూట్రిషన్ సెంటర్ ను మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ు "ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్యమైన పోషకాహారం అత్యంత అవసరం. చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు మరియు యువతకు సరైన ఆహారపు అలవాట్లు పెంపొందించడంలో న్యూట్రిషన్ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తాయి" అని, న్యూట్రిషన్ సెంటర్ ద్వారా ప్రజల్లో పోషకాహారంపై అవగాహన పెంచేందుకు నిర్వాహకులు కృషి చేయాలని సూచించారు. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం తగిన వ్యాయామం, నీటి వినియోగం, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం అవసరమన్నారు. న్యూట్రిషన్ సెంటర్ నిర్వాహకురాలు తీగుళ్ల జయసుధ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాభివృద్ధి లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూట్రిషన్ ప్రతినిధులు మీనారావు ,నరేష్, అతిథి బాలె శేఖర్, నిఖిల్, రామ్ రెడ్డి, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.



# ఆర్ ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీత విజయం కోసం రవియాదవ్ ప్రచారం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత విజయం కోసం ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్ నగర్ బస్తిలలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ కారు గుర్తుకు ఓటు వేసి శ్రీమతి మాగంటి సునీత గోపి నాథ్ ని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి పాదయాత్ర ద్వారా ఇంటి ఇంటికి కరపత్రం ద్వారా ప్రచారం చేయడమైనది ఈ ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. కారు, కేసీఆర్ ను ప్రజలు కోరుకుంటు న్నారు అని ప్రజా వాహిని లో చర్చ జరుగుతోందని కేసీఆర్ ప్రజారంజకమైన పాలన కోసం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కి ఓటు వేసిఆ విజయం తో కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని రవి యాదవ్ ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఓటర్ల కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్, రాజు, గడ్డ మహేష్, స్వామి ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, మజీద్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు